ప్రకాశం జిల్లా తేదీ:03.04.2025

**కనిగిరి సబ్ - డివిజన్లోని కనిగిరి సర్కిల్ కార్యాలయం మరియు పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ A.R దామోదర్ ఐ.పి.యస్ గారు.**

**శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా ఎస్పీ గారు**

**నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**టెక్నాలజీ పై అవగాహన పెంచుకుంటూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించేలా ఉత్తమ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ గారు**

సాధారణ తనిఖీల్లో భాగంగా కనిగిరి డీఎస్పీ కార్యాలయాన్ని తనిఖీ జిల్లా ఎస్పీ గారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, పోలీస్ క్వార్టర్స్,పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. SC/ST, పోక్సో కేసులు మరియు SDPO గారి ప్రత్యేక కేసులకు సంబంధించి ధర్యాప్తుకు డిఎస్పీ గారికి పలు సూచనలు తెలియచేసినారు. ప్రజా ఫిర్యాదుల పిటీషన్లు, డిసిర్బి మరియు డిపిఓ కు సంబంధించిన రిప్లయ్స్ ను త్వరితగతిన పంపించాలని ఆదేశించారు. సబ్ డివిజన్ పరిధిలో నెలకొన్న పరిస్థితులు మరియు శాంతి భద్రతల అంశాలపై కనిగిరి DSP గారితో క్షుణ్ణంగా చర్చించారు. ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ గారు ఆదేశించారు. సబ్ డివిజన్ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బంది ఏఏ విధులు నిర్వర్తిస్తున్నారో ఆరా తీసినారు. విధి నిర్వహణలో వారు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ గారు తెలియచేసినారు.

కనిగిరి సర్కిల్ కార్యాలయం, కనిగిరి మరియు హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ గారు సందర్శించారు. పోలీస్ స్టేషన్ల యొక్క పరిసర ప్రాంతాలను, పోలీస్ స్టేషన్ ల నిర్వహిస్తున్న విధానాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డ్ లను పరిశీలించి, నమోదైన కేసులను త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చూడాలని, కేసుల పరిష్కారంలో జాప్యం వహించే కొలది

బాధితులకు సత్వర న్యాయం అందించలేమని దానికి అనుగుణంగా పోలీస్ స్టేషన్ ల యొక్క నిర్వహణ ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి యొక్క ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఆరా తీశారు. వృత్తిపరంగా, ఆరోగ్యవరంగా, కుటుంబ వరంగా ఏమైనా సమస్యలు ఎదుర్కొంటున్నది, మొదలైన విషయాలను వారితో ముఖాముఖి మాట్లాడారు. సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. క్రికెట్ బెట్టింగ్, శక్తి యాప్, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, సీసీ కెమెరాల యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియచేసి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని, ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తూ చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలన్నారు. కనిగిరిలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

*ZP* హై స్కూల్ విద్యార్థులతో జిల్లా ఎస్పీ గారు కొద్దిసేపు ముచ్చటించారు. విద్యార్థులు క్రమశిక్షణగా మెలిగి, బాగా చదువుకోవాలని, వారి కుటుంబసభ్యులు బైక్ మీద వెళ్లేటప్పుడు రహదారి భద్రత నియమాలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకొని వెళ్ళమని చెప్పాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

జిల్లా ఎస్పీ గారు మహిళా పోలీస్ లతో మాట్లాడుతూ వారి పరిధిలో ఉన్న ప్రజలతో నిత్యం మమేకం అవుతూ, వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కరణలో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాట్ టచ్, రోడ్డు భద్రత నియమాలు, క్రికెట్ బెట్టింగ్, శక్తి యాప్ మరియు మాదక ద్రవ్యాల పై ప్రజలకు మరియు విద్యార్థులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.

కనిగిరి లోని శ్రీ షిరిడి సాయిబాబా మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము జిల్లా ఎస్పీ గారు ముందుగా సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతనంగా నిర్మిస్తున హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ గారు సందర్శించి, ఇప్పటివరకు పూర్తి అయినా పనులను పరిశీలించి మిగిలిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ ను పరిశీలించి, పోలీస్ స్టేషన్ యొక్క నమూనాలో అవసరం మేరకు చేయవలసిన మార్పులను గురించి ఎస్పీ గారు తెలియజేశారు. కనిగిరి లో అంజుమన్ కమిటీ సభ్యులు ,మరియు గ్రానైట్ క్వారీ సభ్యులు కనిగిరిలో నేరాల నియంత్రణకు సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాను అందచేశారు

జిల్లా ఎస్పీ గారు వెంట నిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, కనిగిరి ఎస్సై శ్రీరామ్, *HM* పాడు ఎస్సై మాధవరావు మరియు సిబ్బంది ఉన్నారు.








LUE COLTS


PRAKASAM
POLICE




హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్
మహిళా సహాయ కేంద్రం
మీ రక్షణ మా
RECEPTION


COMPARATIVE STATEMENT
2022
2023
2024


PRAKASAM POLICE
PRAKASAM
POLICE
సత్యమేవ జయతే


PRAKASAM POLICE
సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం - కనిగిరి
PRAKASAM
POLICE
SUB - DIVISIONAL POLICE OFFICE - KANIGIRI













